అంబరాన్నంటిన మేడే సంబరాలు

వాడవాడలా అరుణ పతాక రెపరెపలు

ఏలూరు (టూటౌన్): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ప్రతి కార్మిక వాడ, సెంటర్లలో సంబరాలు అంబరాన్నంటాయి. ప్రతి చోటా అరుణ పతాకాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మేడే స్ఫూర్తిని కార్మికుల్లో రగిలించారు. హేలాపురి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో అసోసియేషన్ అధ్యక్షుడు లింగమల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమాసాయి, ఉపాధ్యక్షులు నియమాల కృష్ణ, కోశాధికారి పిట్ట సాయి, కమిటీ సభ్యులు పి.జగదీష్, సోమేశ్వరరావు, తోట మోహనరావు, నరసింహారావు, గుడివాడ లీలా ప్రసాదరావు, జె.శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏలూరు గడియార స్తంభం సెంటర్ నుంచి వన్‌టౌన్ మార్కెట్ ప్రధాన వీధుల మీదుగా బిర్లా భవన్ సెంటర్, కన్నయ్య పార్క్ వరకు జట్టు లాగుడు బండ్ల కార్మికులు ఆ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శనలో కార్మికులు దేశాన్ని పట్టి పీడిస్తున్న ఉగ్రవాదాన్ని అరికట్టాలని కోరుతూ ఒక కార్మికుడు ఉగ్రవాది వేషధారణలో తుపాకీతో ప్రజల్ని కాలుస్తున్నట్టు కలియతిరిగి ఆకట్టుకున్నాడు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస డాంగే, ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పి.కిషోర్, జట్టు బండ్లు లాగుడు కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

● ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు భజంత్రీ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఏలూరు కార్పొరేషన్ వద్ద, కార్పొరేషన్ పరిధిలోని వివిధ మున్సిపల్ సర్కిల్స్ వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● చేతి వృత్తిదార్ల సంఘం ఆధ్వర్యంలో పత్తేబాద మరకావారి వీధిలో సంఘం కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. డీవైఎఫ్ఐ ఏలూరు నగర కమిటీ నాయకులు కొల్లి ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని నేటి పాలకులు 12 గంటలు చేయాలని తప్పుపట్టారు. కార్యక్రమంలో పట్టెం త్రివిక్రమరావు,పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

● మదర్ థెరిస్సా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుక నిర్వహించారు. యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయినపర్తి మాధవరావు, బయ్యారపు రాజేష్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కాశీ కృష్ణ, యూనియన్ జిల్లా అధ్యక్షులు కందుల సంతోష్, నమ్మిన లక్ష్మి, చాట్ల సాయిబాబా, బయ్యారపు కుటుంబరావు, పరస చిన్నబాబు, తోట కూర రవి తదితరులు పాల్గొన్నారు.

● సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీసు వద్ద ఏర్పాటుచేసిన మేడే సభలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే హక్కు మోదీకి ఎక్కడిదని ప్రశ్నించారు. కార్మిక చట్టాలను రద్దు చేసే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, వైఎస్ కనకారావు, గొట్టాపు రవికిషోర్, ఎర్ర రాంబాబు, టి.రజిని, జి.లోకేవ్వరి, టీపీఆర్ దొర, ఎ.జాన్ బాబు, జె.గోపి, ఎం ఇస్సాకు, పి.రవికుమార్, హైమావతి, ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో పలు ఆటో స్టాండ్లలో మేడే కార్యక్రమాలను నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.గోపి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతున్న రాపిడో వంటి కార్పొరేట్ సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చక్రాల అమర్ కుమార్, బొద్దేపల్లి చంద్ర శేఖర్, అడ్డాల నాని, కె.అశోక్, ఎండీ బాషా, టి.అప్పారావు, శివకుమార్, కోలా రాజా, బి.త్రినాథ్, వి.విజయ్, వై.బాలాజీ, ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

● ఇఫ్టూ ఆధ్వర్యంలో ఏలూరు మార్కెట్ యార్డు ఆవరణలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బానిసత్వానికి వ్యతిరేకంగా చికాగో అమర వీరులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలని పరిరక్షించాలని నినదించారు. ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్, ఇఫ్టూ మ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలన్న దుర్మార్గపు ఆలోచనతో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఇఫ్టూ నాయకులు యర్రా శ్రీనివాసరావు, కోరడ అప్పారావు, పల్లి గంగరాజు, మీసాల రమణ, మంగరాజు రాము, బండి నాగేశ్వరరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. బైపాస్ ముఠా, గుడ్ హమాలీ కార్మికుల వద్ద, కోడెల హమాలీ కాలనీ వద్ద, బావిశెట్టి వారిపేట, మెయిన్ మార్కెట్ తదితర 18 ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు.

● ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.. మెయిన్ బజార్లోని జలవాని సెంటర్లో జట్టు లాగుడు బండ్ల కార్మిక సంఘం స్థూపం వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్ యూనియన్ వ్యవస్థాపకులు చిలుకూరి రమేష్‌కుమార్ పూలమాల వేశారు. వైఎంహెచ్ఏ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే అత్తులూరి సర్వేశ్వరరావు స్మారక స్థూపం వద్ద జెండాను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే ఆవిష్కరించారు. టి.జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్, ఏలూరు పట్టణ పొగాకు పనివారల సంఘం, దక్షిణపు వీధి సీపీఐ శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.



ఏలూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ


ఉగ్రవాదాన్ని అరికట్టాలని


ర్యాలీలో గ్యాస్ ధర తగ్గించాలని మహిళ నిరసన


ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న నాయకులు



ఏలూరు మెయిన్ బజార్ జలవాణి సెంటర్లో..


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్



మేడే ప్రదర్శనలో పాల్గొన్న ఇఫ్టూ నాయకులు

కనీస వేతనాలు అమలు చేయాలి

దెందులూరు: ప్రభుత్వాలు కనీస వేతన బోర్డు నియమించి, వేతనాలు నిర్ణయించాలని జిల్లా కార్యదర్శి ఎం కృష్ణ చైతన్య అన్నారు. ఏలూరు రూరల్ మండలం ఆశ్రం వైద్యశాల అల్లూరి సీతారామరాజు మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కె.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మేడే వేడుక నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ మాట్లాడారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి దర్శనం నరేష్, దర్శకులు విజయ సతీష్, రామకృష్ణ, భాస్కర్ మహిళా నాయకులు జామాయమ్మ, వెంకటరమణ, బీబీ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు


శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఈ శిక్షణ తరగతుల్లో నాలుగో రోజు గురువారం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి సీనియర్ రిసోర్స్ పర్సన్ డి.శ్రీవల్లి ఓం నినాదంతో యోగా క్లాసులు చెప్పడం, మన తెలుగు భాషా గొప్పతనాన్నీ వివరిస్తు ఉదాహరణగా అచ్చులమాల సంపూర్ణ రామాయణంపై శిక్షణ ఇచ్చారు. బీవీఎస్ లక్ష్మి విద్యార్థులతో నీతి కథలు చెప్పించారు. విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. రిసోర్స్ పర్సన్ పి.శంకర్ డ్రాయింగ్ టీచర్ విద్యార్థులకు అనేక రీతుల్లో డ్రాయింగ్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు, ఎండీఏ అస్లాంపాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలపై ఆరా


ఆశ్రంలో మానసిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్) : ఆశ్రం హాస్పిటల్‌లోని మానసిక ఆరోగ్య కేంద్రాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మానసిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అందుతోన్న సౌకర్యాలపై ఆరా తీస్తున్నట్టు చెప్పారు. ఆశ్రం ఆస్పత్రిలోని మానసిక ఆరోగ్య కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశ్రం సీఈఓ హనుమంతరావు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు మండలం పోణంగి సబ్ స్టేషన్ పరిధిలో లైన్ల వార్షిక మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏలూరు డివిజన్ ఈఈ కేఎం అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోణంగి రోడ్డు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

జాలిపూడిలో అమ్మవార్లకు స్వాగతం

దెందులూరు: ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో 45 రోజుల జాతర భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం గణాచార్లను వీధివీధినా ఇంటింటా భక్తులు ఆహ్వానించారు. కాళ్లకు జలాభిషేకం చేసి హారతులిచ్చి స్వాగతం పలికారు. జాలిపూడి జాతర ఉత్సవ కమిటీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ దాసరి నాగమల్లేశ్వరి, బుజ్జి, నాయకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

గురునాథరావు నియామకం హర్షణీయం

జంగారెడ్డిగూడెం: మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావును నియమించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ వద్ద జెట్టి గురునాథరావును తన కార్యాలయంలో వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జెట్టిని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలో జెట్టి గురునాథరావు సేవలు ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. జెట్టి నిబద్ధతను గుర్తించి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వారికి పదవి ఇవ్వటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుక్కల ధర్మరాజు, ఓరుగంటి నాగేంద్ర కుమార్, చలమాల శ్రీనివాస్, తాడేపల్లి ఉమాదేవి, కొయ్యే లీలాధర్ రెడ్డి, వెంప లివింగ్‌స్టన్, కుర్రు రవి, వీరవెల్లి సోమేశ్వరరావు, తేదా మహేష్, కాటం ప్రసాద్, కాటం డేవిడ్, రామారావు, ఉమర్ మహమ్మద్, పిండి రాము, ఏలూరు ఫణికుమార్, కుమారి, కత్తి వసంతు, సతీష్, జమీరు, దున్న శివ, దిరిసిపోము సోమరాజు, కడిమి కిరణ్, మద్దిపాటి శ్రీను, గుత్తి రామకృష్ణ, గుబ్బల వెంకటేశ్వరరావు (అబ్బాస్), లక్కవరం నుండి పత్తి వీరస్వామి, గురునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో మలేరియా కేసులు

- 153 సమస్యాత్మక గ్రామాల గుర్తింపు
- ఈ ఏడాది 42 మలేరియా కేసుల నమోదు
- కొనసాగుతున్న మలాథియన్ స్ప్రేయింగ్ పనులు
- జూలై 15 తర్వాత రెండో దశ పనులు


ముంజులూరులో స్ప్రేయింగ్ పనులు చేస్తున్న సిబ్బంది

బుట్టాయగూడెం: ఈ ఏడాది గిరిజన గ్రామాల్లో మలేరియా కేసులు అధికంగా నమోదవుతున్నాయి. దీంతో మలేరియా నివారణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెం పీహెచ్‌సీ, పోలవరం మండలం ఎల్ఎన్‌డిపేట పీహెచ్‌సీల పరిధిలో అత్యధికంగా కేసులు నమోదవుతున్నాయి. గతేడాది మొత్తం 93 మలేరియా కేసులు నమోదు కాగా, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 42 మలేరియా కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో మన్యం గిరిజన గ్రామాల్లో ఆందోళన నెలకొంది. మలేరియా కేసుల కట్టడికి చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

మలాథియన్ స్ప్రేయింగ్ పనులు

గిరిజన మండలాలైన బుట్టాయగూడెం, పోలవరం, వేలేరుపాడు మండలాల్లో తొలి విడత మలాథియన్ స్ప్రేయింగ్ పనులను మలేరియా శాఖ అధికారులు ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతంలోని 153 గ్రామాలను మలేరియా సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. తొలి విడతలో బుట్టాయగూడెం మండలంలోని మారుమూల గ్రామాలైన ముంజులూరు, కన్నారప్పాడు, ఉప్పరిల్ల, తదితర గ్రామాల్లో మలేరియా స్ప్రేయింగ్ పనులు చేపట్టారు. మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పోలవరం మండలం కుంకాల, వేలేరుపాడు మండలం కొయిదాల్లో మలాథియాన్ స్ప్రేయింగ్ పనులను ప్రారంభించారు. ఈ నెలాఖరు నాటికి 153 గ్రామాల్లో కూడా తొలి విడత స్ప్రేయింగ్ పనులు పూర్తికి కృషి చేస్తున్నట్టు మలేరియా అధికారులు చెబుతున్నారు.

ప్రజలు సహకరించాలి



గత ఏడాది కంటే ఈ ఏడాదికి మలేరియా కేసులు ఎక్కువ నమోదైనట్టు గుర్తించాం. వాటి నివారణకు కచ్చితమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం గ్రామాల్లో మలాథియన్ స్ప్రేయింగ్ పనులు చేపట్టాం. ఈ పనులకు ప్రజలు సహకరించాలి. తప్పనిసరిగా వారి ఇళ్లల్లో స్ప్రేయింగ్ చేయించుకోవాలి.

– పీఎస్ఎస్ ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి, కేఆర్‌పురం

42 కేసుల నమోదు



ఈ ఏడాది పులిరామన్నగూడెం, ఎల్ఎన్‌డీపేట పీహెచ్‌సీల పరిధిలో 42 మలేరియా కేసులు నమోదయ్యాయి. ఆయా గ్రామాల పరిధిలో మలేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

– వి.పెద్దిరాజు, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్, బుట్టాయగూడెం

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	18	అరటి కాయ (1)	06-08
వంకాయలు (గులాబీ)	28	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	36	బీన్సచిక్కుడు	--
వంకాయలు (తెలుపు)	30-46	చామదుంపలు	54
బెండకాయలు	30	ములక్కాడలు	08, 10
పచ్చిమిర్చి	32	కంద	--
కాకర కాయలు	30-38	బీట్‌రూట్	34
బీరకాయలు	30	కీరా దోస	38
బీరకాయలు (పందిరి)	44	ఫ్రెంచ్‌బీన్స్	70
క్యాబేజీ	20	అల్లం	60
క్యారెట్	34	కొత్తిమీర (కట్ట)	25
దొండకాయలు	20	పాలకూర	12
బంగాళదుంపలు	32	తోటకూర	10
ఉల్లిపాయలు	24	చుక్కకూర	12
గోరుచిక్కుడు	38	గోంగూర	07-10
దోసకాయలు	20	పుదీనా	05
ఆనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ (ఇంద్ర)	21.00	24
ఏలూరు - జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	33
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	43
ఏలూరు - బీహెచ్ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	15

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	20
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.15	4822	24
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	18
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	10.45	4798	09
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	21.15	4802	22
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	27
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	18
ఏలూరు - తిరుపతి	16.00	4830	31

మాజీ హోం మంత్రి వనిత పరామర్శలు

ద్వారకాతిరుమల: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత గురువారం పరామర్శించారు. ఐఎస్ జగన్నాథపురంలో ఇటీవల టీడీపీ నాయకుల దాడితో గాయపడ్డ ఉప సర్పంచ్ అయినపర్తి కుటుంబరావును పరామర్శించారు. గుర్తు తెలియని వ్యక్తులు పొగాకు బేరన్, ట్రాక్టర్‌ను దగ్ధం చేయడంతో నష్టపోయిన పార్టీ నాయకుడు ముత్తింటి నాగేశ్వరరావును, గుండె శస్త్రచికిత్స చేయించుకున్న పసుపులేటి మోహన్‌రాజును వనిత పరామర్శించారు. స్కూల్ బస్సు ఢీకొట్టడంతో కాలు విరిగి, తీవ్ర గాయాలు పాలైన రామానుజాపురానికి చెందిన గౌతు అన్నవరం, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ముమ్మడి నాగేశ్వరరావు, శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన భార్య రమాదేవి, డయాలసిస్ పేషెంట్ కొక్కిరిపాటి ధనలక్ష్మి, కాళ్లు చచ్చుబడిపోయి ఇంటి వద్దే ఉంటున్న పార్టీ కార్యకర్త గుడె బ్రహ్మయ్యలను ఆమె పరామర్శించారు. తిరుమలంపాలెంలో ఇటీవల మృతి చెందిన సర్పంచ్ పల్లి నిర్మల ప్రసాద్ తండ్రి అబ్రహం సంతాప సభలో వనిత పాల్గొన్నారు. అదే గ్రామంలో మృతి చెందిన ఆశావర్కర్ జొన్నకూటి కృష్ణవేణి కుటుంబాన్ని పరామర్శించారు. అరకు-ఒరిస్సా బోర్డర్‌లోని జలపాతంలో గల్లంతై, మృతి చెందిన గుళ్లపాడుకు చెందిన బీటెక్ విద్యార్థి గొన్నూరి కిషోర్ కుటుంబాన్ని వనిత ఓదార్చారు. వనిత వెంట పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు బొండాడ వెంకన్నబాబు, సర్పంచ్‌లు పసుపులేటి ఏసుబాబు, దాకారపు బంగారమ్మ, భోగరాజు పెద్ద చిన్ని, భోగరాజు సాయికృష్ణ, షేక్ మస్తాన్ భాషా, మల్లెపూడి నాగమణి, పసుపులేటి సత్యానారాయణ, మటపర్తి పుల్లారావు, అగ్గియ్య, గుదె వెంకటరత్నం, ఆకుర్తి సత్యన్నారాయణ, గ్రంధిపాముల వెంకటేశ్వరరావు, మాంద్రు అబ్బులు, పెద్దిన దిలీప్, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, గొన్నూరి జాన్, గొన్నూరి శేషమ్మ, దాసరి ఏసురత్నం తదితరులున్నారు.


బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీ మంత్రి వనిత

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఏలూరు
90102 23729
70133 28923
Office mail : tpgadvt@gmail.com